నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం 04 ఏప్రిల్ 2024 పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# బేస్మెంట్ నిర్మాణాల్లో మాయాజాలం

-పనుల్లో నాణ్యతకు పాతర

-30 లక్షల కు పైగా దోపిడి

-భవిష్యత్తు మనుగడ ప్రశ్నార్థకమే

-లబోదిబో అంటున్న లబ్ధిదారులు

నిర్మాణాలు వేగవంతం చేయాలన్న అత్యుత్సాహం, గుత్తేదారు మెటీరియల్ ను పేరాసతో పొదుపుగా వాడిన విధానం, అధికారుల పర్యవేక్షణ లోపం వెరసి వాటి భవిష్యత్తు మనుగడను ప్రశ్నార్థకం చేస్తోంది. నేపథ్యంలో గృహ లబ్ధిదారులు లబోదిబో అంటుండగా కాంట్రాక్టర్ కు లక్షల వర్షం కురిపించిన వైనం.





**అనంతసాగరం (మేజర్ న్యూస్ )**అనంతసాగర మండలం సోమశిల లో జగనన్న లేఔట్ లోని నిర్మాణాల్లో అవినీతి బాగోతం రాజ్యమేలుతోంది. గృహ నిర్మాణాల కాంట్రాక్ట్ ను చేజిక్కించుకున్న వ్యక్తి మరొకరికి కమిషన్ దామాషా ప్రకారం పనులను అప్పగించారు. మొత్తం 114 ఫ్లాట్ల లో బేస్మెంట్ వరకు పూర్తయినవి 101 ఉండగా, రూఫ్ స్థాయిలో మూడు, లింటెల్ స్థాయిలో ఒకటి ఉన్నాయి. ఇక 13 ఫ్లాట్లలో ఎటువంటి పనులు జరగని పరిస్థితి నెలకొని ఉన్నది. అక్కడి ప్రాంత ప్రాథమిక పరిస్థితులను గమనిస్తే చర్చికి ఎదురుగా, ప్రక్కన గతంలో రహదారి కంటే దిగువన పది అడుగుల లోతు ఉంటున్న పరిస్థితి. నిత్యం నీటి ఊటతో బురదమయంగా ఉండిన ప్రాంతం అది.అయితే ఆ ప్రాంతాలను పెద్దపెద్ద బండరాళ్లతో నింపి చదును చేశారు. వాస్తవానికి ఆ ప్రాంతం ప్రాజెక్టు పరిధిలో ఉండేది. అయితే గ్రామంలో రెవెన్యూ భూమి అంతమంది లబ్ధిదారుల గృహ నిర్మాణాలకు సరిపోయేలా ఎక్కడ తావులేని పరిస్థితి నెలకొన్నది. దీనితో జిల్లా అధికారులు ఆ శాఖ అధికారులతో చర్చలు జరిపి జగనన్న లేఔట్ల ఏర్పాటుకు అనుమతులు పొందారు.

**బేస్మెంట్ నిర్మాణాల్లో మాయాజాలం**

కొత్తపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి సబ్ కాంట్రాక్టు క్రింద ప్రధాన గుత్తేదారు అనుమతితో నిర్మాణాలకు అంకురార్పణ చేశారు. ప్రభుత్వం ఒక్కో బేస్మెంట్ నిర్మాణానికి 60 వేల రూపాయలను కేటాయించింది. ఈ బిల్లుల చెల్లింపును నిర్మాణాల పురోగతిని

మిగతా 2లో

## దుర్మార్గపు పాలనను అంతమొందించండి. వేమిరెడ్డి



**ఉదయగిరి మేజర్ న్యూస్.**తెలుగుదేశం అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే మనకు భవిష్యత్తు అని లేకపోతే అనేక కష్టనష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందని నెల్లూరు ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మండల

మిగతా 2లో

## మరింత మెరుగైన పాలన అందిస్తాం.

- నెల్లూరు పార్లమెంటు వైసిపి అభ్యర్థి వేనుంబాక విజయ సాయి రెడ్డి.



**విడవలూరు మేజర్ న్యూస్.**మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మరింత మెరుగైన పాలన అందిస్తామని నెల్లూరు వైసీపీ పార్లమెంట్ అభ్యర్థి వెనుంబాక విజయసాయిరెడ్డి అన్నారు. మండలంలోని రామతీర్థంలో బుధవారం

మిగతా 2లో

## అధికారుల్నే మీ దగ్గరకు తీసుకువస్తా.

- మిమ్మల్ని సంప్రదించే ఏ పనైనా చేస్తాం
- వచ్చేది టీడీపీనే...మేము కూడా పెన్షన్లు ఇంటికే పంపిస్తాం
- పెన్షన్‌దారులకు హామీ ఇచ్చిన మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- ల్యాండ్ పుల్లింగ్ ప్రపంచంలోనే ఓ రికార్డ్
- 45వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం
- నారాయణకు ఘన స్వాగతం పలికిన నాయకులు, ప్రజలు



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**పెన్షన్ విషయాన్ని...వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తోందని... మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ

మిగతా 2లో

## పండు ముసలవ్వతో రాజకీయం

పార్టీ అభ్యర్థి దగ్గర పరపతి కాపాడుకునేందుకే కండువాలు మార్పిడి
పింఛన్ ఇప్పిస్తామని మీటింగ్ కి తీసుకువెళ్లి కండువా వేసిన వైనం

2లో...



## ఈనెల 14 వరకు ఓటు నమోదుకు అవకాశం

- 10 గుర్తింపు కార్డులతో ఓటు హక్కు వినియోగించుకోవచ్చు
- ప్రియదర్శిని కళాశాలలో కౌంటింగ్
- జిల్లా ఎన్నికల అధికారి హరి నారాయణన్



## వాహన తనిఖీలు నిర్వహించిన ఆర్.ఓ. వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్

2లో...



# బేస్మెంట్ నిర్మాణాల్లో మాయాజాలం

ప్రామాణికంగా తీసుకొని మూడు దశలలో కాంట్రాక్టర్ కు ప్రభుత్వం చెల్లిస్తుంది.పనుల నిర్మాణాలను ప్రధాన కాంట్రాక్టర్ నుండి పొందిన ఆ వ్యక్తి ఆది నుండి నాసిరకపు పనులకే పెద్ద పీట వేశాడు. స్థానికంగా ఉన్న తన సామాజిక వర్గానికే చెందిన నిర్మాణంలో ప్రావీణ్యత కలిగిన బేల్దారులతో లోపాయకార ఒప్పందాన్ని కుదుర్చుకున్నాడు.17 అడుగుల పొడవు 16 అడుగుల వెడల్పు ఉన్న బేస్మెంట్ నిర్మాణానికి తక్కువ మొత్తంలో కూలీలు ఇచ్చేలా మొత్తం ఫ్లాట్లలో నిర్మాణాలు వారే చేపట్టేలా,వారికి నచ్చినట్టుగా వారి ఇష్టం వచ్చినట్లు పనులను పూర్తిచేసేలా సూక్ష్మ, మర్మమైన ఒప్పందాన్ని చేసుకున్నాడు. ఒక్కో బేస్మెంట్ నిర్మాణానికి ఇద్దరు కూలీలు ఇద్దరు బేల్దారులతో పనులు నాణ్యత ప్రమాణాలకు తావు లేకుండా వాటిని పాతర వేసేలా సాగాయి. ఇలా ఒక బేస్మెంట్ను ఇద్దరు ముగ్గురితో నిర్మించాలంటే కనీసం మూడు నుండి నాలుగు రోజులు పడుతుంది.అయితే ఒక్కరోజులో ఆ అతికొద్ది కూలీలు బేల్దారులు రెండు నుంచి 5 బేస్మెంట్లను పూర్తి చేశారంటే చేపట్టిన పనుల్లో పస ఎంత అన్నది అర్థం చేసుకోవచ్చు.నిర్మాణానికి ఉపయోగించిన ఇసుక సిమెంటు విషయంలోనూ వారు చాలా పొదుపును ప్రదర్శించారు. బేస్మెంట్ మరియు దానిపై బెల్టు నిర్మాణానికై 20 బస్తాల సిమెంటు ప్రభుత్వం కేటాయించింది. బెల్టు కాకుండా బేస్మెంట్ నిర్మాణానికి 12 బస్తాల సిమెంటు వినియోగించాలి.ఇక బెల్టు నిర్మాణానికి 8 బస్తాలు ఉపయోగించాలి.12 బస్తాల సిమెంట్ వినియోగించాల్సి ఉండగా కేవలం 6 నుంచి 8 బస్తాల సిమెంటును ఉపయోగించారు అన్న విమర్శ తీవ్రస్థాయిలో వినవస్తోంది. బేస్మెంట్ కోసం పునాది రెండున్నర అడుగులు తీయాల్సి ఉండగా కేవలం ఒకటిన్నర అడుగు మాత్రమే తీశారు.బేస్మెంట్ బెడ్ కై కాంక్రీట్ వేసిన తర్వాత దిమ్మిసలతో వాటిని బాగా అనగా కొట్టాలి. నీటితో క్యూరింగ్ చేయాలి. అయితే అలా చేయలేదని అప్పట్లో కాంట్రాక్టర్ పై లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.నిర్మించిన బేస్మెంట్లు తొలినాళ్లలోనే పగుళ్లు ఇచ్చి కృంగిపోయిన సందర్భాలు ఉన్నాయి. బేస్మెంట్ లోని భాగం నుండి చేయి పెడితే బయటికి వచ్చే పరిస్థితి నెలకొన్నది. ఇదేందని సర్వత్ర ఆగ్రహం వ్యక్తం చేయగా ఆ పగుళ్లకు నెర్రులకు సిమెంటు పాలతో పైపై మెరుగులు దిద్ది గుత్తేదారు మమా అనిపించారు.

**30 లక్షలకు పైగా దోపిడి**

ఇలా వారు నాణ్యత లేకుండా పనులను చేసి ఉన్నారు. ఆది నుంచి గుత్తేదారు ప్రతి పనిలోనూ, మిగులుదల, ఆదానే తన అజెండాగా తన ఇష్ట ప్రకారం పనులను చేపట్టాడు. నిర్మాణానికి వాడిన రాళ్లు, ఇసుక, సిమెంటు, లోపాయ కారం ఒప్పందంతో మగత అంటూ చెల్లించిన కూలీలు లెక్కగడితే ఒక్కో బేస్మెంట్ నిర్మాణానికి కేవలం 14 నుంచి 18 వేల రూపాయలు మాత్రమే ఖర్చు చేసినట్లు అక్కడి పనుల పటిష్టతను గమనిస్తే ఇట్టే అర్థమవుతుంది.వాస్తవంగా ఒక్కో బేస్మెంట్ నిర్మాణానికి 40 నుండి 50 వేల రూపాయలు ఖర్చు అవుతుంది. అయితే ఇక్కడ మాత్రం ఒక్కో బేస్మెంట్ కు ప్రభుత్వం కేటాయించిన మొత్తంలో కేవలం సుమారు 20 వేల రూపాయలు మాత్రమే ఖర్చు, 40 వేల రూపాయలు మిగులు జరిగిందని తీవ్ర ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.ఈ విధంగా మొత్తం 101 బేస్మెంట్ స్థాయిలో నిర్మాణాలు పూర్తికాగా 30 నుంచి 40 లక్షల రూపాయలు గుత్తేదారు దోపిడి చేశారన్న విమర్శలు హల్చల్ చేస్తున్నాయి. వాస్తవానికి బేస్మెంట్ బిల్లును చెల్లించాలంటే బెల్ట్ నిర్మాణం పూర్తయిన తర్వాతే అవి జరగాలి. అయితే బేస్మెంట్లో భాగమైన బెల్ట్ నిర్మాణం పూర్తికాకముందే, అది కూడా మూడు దశలలో గుత్తేదారుకు బిల్లులు చేయాల్సి ఉండగా మొత్తం 100 నిర్మాణాలకు ఒక్కసారిగా బిల్లులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇక కాంట్రాక్టర్ తో సంబంధం లేకుండా ఓ పదిమంది సొంతంగా నిర్మాణాలు చేసుకుంటున్నారు. వారికి మాత్రం బెల్టు నిర్మాణం జరిగితేనే బేస్మెంట్ పూర్తి బిల్లు ఇస్తామని అధికారులు చెబుతున్నారని,ప్రభుత్వ నిబంధనలు గుత్తేదారుకు వర్తించవా మాకు మాత్రమే నా అని ఆ లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**భవిష్యత్తులో మనుగడ ప్రశ్నార్థకమే**

ఇంటి నిర్మాణం పది కాలాలు పటిష్టంగా ఉండాలంటే దృఢంగా చేపట్టిన బేస్మెంట్ పునాది పనులే. అసలు ఎటువంటి నిర్మాణాలకు అనుకూలత లేని ఈ తరహా ప్రాంతాలలో ప్రత్యేక డిజైన్తో నిర్మాణాలు జరగాల్సి ఉంది. పిల్లర్లతో బేస్మెంట్ నిర్మించి ఉంటే భవిష్యత్తులో గృహాలకు ఎటువంటి డోకా ఉండదన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. అయితే నాసిరకంగా నిర్మించి ఉన్న బేస్మెంట్ పై భవిష్యత్తులో నిర్మించబోవు పురోగతి పనులు చేపడితే వాటి మనుగడ ప్రశ్నార్థకమైనని ఇక్కడి తీరుతెన్నులను గమనిస్తున్న గ్రామస్తులు, కొందరు ఇతర బేల్దారులు అంటున్నారు. జిల్లాస్థాయి అధికారుల ఆదేశాలతో జగన్ అన్న లేఔట్లలో నిర్మాణాలను వేగవంతం చేసి పురోగతి సాధించాలని అధికారుల ఆదేశాలు అవినీతి గుత్తేదారులకు వరంగా మారిందని సర్వత్ర అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు.వారికి క్షేత్రస్థాయి అధికారులు తోడ్పాటును అందించడం, అధికారంలో ఉన్న పార్టీ నాయకుల అండదండలు కలిసొచ్చాయి సర్వత్ర అంటున్నారు.

**ఇకనుంచి అలా జరగదు (హౌసింగ్ ఏఈ శరత్ చంద్ర)**

ప్రస్తుతం ఉన్న హౌసింగ్ ఏఈ శరత్ చంద్రను నిర్మాణాల నాణ్యత లేమి తీరుపై ప్రశ్నించడం జరిగింది. తాను కొత్తగా వచ్చానని గతంలో ఏం జరిగింది అన్నది తెలియదని, పరిశీలిస్తానని అన్నారు. ఆశ్చర్యం ఏమిటంటే అలా జరుగుతుంటే లబ్ధిదారులు దగ్గర ఉండాలి కదా ఏం చేస్తున్నారని అని ఎదురు ప్రశ్నించడం జరిగింది. జరిగిన ఆ తరహా పనులకు తాను బాధ్యుడును కానని తన హయాంలో మాత్రం అలా జరగనివ్వనని అన్నారు. అలా నాసిరకపు పనులు జరిగిందంటే లబ్ధిదారుల నిర్లక్ష్యం కూడా ఓ కారణమని గత హౌసింగ్ ఏ ఈ అధికారిని వెనుకేసుకుని వచ్చే ప్రయత్నం చేశారు.అసంపూర్తిగా నిలిచి ఉన్న ఆ వంద బేస్మెంట్ నిర్మాణాలను, పూర్తిస్థాయిలో గృహాన్ని నిర్మించరా అని ప్రశ్నించడం జరిగింది. నిర్మాణాలు చేపట్టాలంటే నీటి సమస్య ఉందని గుత్తేదారు చెబుతున్నారని అధికారి తెలిపారు.

# మరింత మెరుగైన పాలన అందిస్తాం.

సిద్ధం బహిరంగ సభను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఏదో ఒక సంక్షేమ పథకం అందిందని గుర్తు చేశారు కేవలం సంక్షేమ పథకాలతో కాకుండా అభివృద్ధిని కూడా చేసి చూపించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దగ్గుతుందన్నారు ఈ ఎన్నికల్లో డబ్బున్నటువంటి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి టిడిపి తరఫున ఎంపీ అభ్యర్థిగా కోవూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా వేమిరెడ్డి భారతి రెడ్డి బరిలో నిలుస్తున్నారని వారు గెలిస్తే జిల్లా నియోజకవర్గ పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఒక్కసారి ఆలోచించాలని తెలిపారు తాను జగన్మోహన్ రెడ్డి తాత రాజారెడ్డి వద్ద రాజశేఖర్ రెడ్డి వద్ద ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి వద్ద పనిచేస్తున్నానని వారు ఎలాంటి వారు వాళ్ళ కుటుంబం ఎలాంటిదో తనకు తెలుసని వారు పేద ప్రజలకు మంచి చేయాలని కోరుకుంటారని తెలిపారు. ముఖ్యంగా పేదలకు అందించే సామాజిక పెన్షన్ విషయంలో టిడిపి నాయకుడు చంద్రబాబు నాయుడు అనుచరుడైన గతంలో ఎన్నికల కమిషనర్ గా ఉన్నటువంటి వ్యక్తి చేత ప్రస్తుత ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేయించి వృద్ధులకు వికలాంగులకు పెన్షన్లు ఇంటి వద్ద అందించకుండా చేశారని దీనిని ప్రజలు గుర్తించాలని తెలిపారు టిడిపి ప్రభుత్వం వస్తే ఇలాంటి పరిస్థితుల్లో ఉంటాయని గుర్తు చేశారు మరో రెండు నెలలు అవస్థలు తీరుతాయని మళ్లీ అధికారంలోకి మన ప్రభుత్వం వస్తుందని అప్పుడు కష్టాలన్నీ తీరుతాయని తెలిపారు. ఇప్పటివరకు కోవూరు నియోజకవర్గంలో ఆరుసార్లు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారని ఆయన తండ్రి నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మూడుసార్లుగా ఎమ్మెల్యేగా గెలిచి కోవూరు అభివృద్ధికి దోహదపడ్డారని గుర్తు చేశారు ఈసారి ఎన్నికల్లో కూడా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా తనను ఎమ్మెల్యేగా నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు.

**వారి వద్ద డబ్బులు తీసుకుని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి.**

త్వరలో జరగబోవు ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా బరిలో ఉన్న వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఒక ఓటుకి 5000 నుంచి పదివేల రూపాయలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని వారి వద్ద డబ్బులు తీసుకొని పోలింగ్ బూతులు రెండు ఓట్లు ఫ్యాన్ పై వేయాలని కోవూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి అన్నారు సిద్ధమసభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మరింత మెరుగైన పాలన అందించేందుకు మరోసారి అవకాశం కల్పించాలని ఆయన కోరారు ముఖ్యంగా ఎన్నికల్లో డబ్బున్న వాళ్ళు బరిలో నిలిచేందుకు సిద్ధమయ్యారని ప్రజలు వారిని గుర్తించి ప్రజాసేవకులకు ఓటు వేయాలని ఆయన కోరారు గతంలో తాను తప్పు చేశానని ఆ తప్పు ఏమిటంటే కొంతమందిని నమ్మి తమతో పాటు తెచ్చుకున్నానని వారు ఎన్నికల సమయంలో డబ్బులు అమ్ముడుపోయి తెలుగుదేశం లో చేరారని అయితే ప్రజలు మాత్రం తమవంటే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీని నిర్వహించారు అనంతరం పలువురు నాయకులు కార్యకర్తలు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డికి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రసన్నకుమార్ రెడ్డికి సన్మానం చేశారు . ఈ సందర్భంగా మండలంలోని 14 పంచాయతీలు చెందిన దాదాపు 700 మంది టీడీపీ నాయకులు వైఎస్ఆర్సిపి లో చేరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ చక్రవర్తి,నాయకులు వీరి చలపతిరావు, అచ్యుత్ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి ,సురేందర్ రెడ్డి,నల్లపురెడ్డి రజత్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దుర్మార్గపు పాలనను అంతమొందించండి. వేమిరెడ్డి

కేంద్రంలోని అల్ ఖైర్ ఫంక్షన్ హాల్ లో మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు జనసైనికులు బిజెపి నాయకులతో సమీక్ష సమావేశం పరిచయకార్యక్రమాన్ని ఉదయగిరి, సీతారాంపురం కన్వీనర్లు బయ్యన్న ప్రభాకర్ రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది కలయికతో కూడిన పార్టీలలో విభేదాలు సహజమని వాటిని పక్కన పెట్టి పార్టీ విజయానికి కష్టపడాలన్నారు. పార్టీలు వేరు వ్యక్తిగతం వేరు అని వ్యక్తిగతాన్ని పార్టీకి రుద్దవద్దని తెలిపారు. చిన్న చిన్న విభేదాలను పరిష్కరించుకునేందుకు ప్రతి మండలంలో ఐదు మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసుకొని వారి ద్వారా విభేదాల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అవసరమైతే మేం కూడా రంగంలోకి దిగుతామన్నారు. తిరిగి వైసిపి అధికారంలోనికి వస్తే ప్రతి ఒక్కరం బాధ పడవలసి వస్తుందని తెలిపారు. కనుక కలిసికట్టుగా పనిచేసి తెలుగు దేశాన్ని గెలిపించి నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. నెల్లూరు ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నైన నన్ను ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ గారి సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేయడంతో పాటు క్షేత్రస్థాయిలో పనిచేసి వారి చేత కూడా సైకిల్ గుర్తుపై ఓటు వేయించి గెలిపించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమం లో మాజీ శాసన సభ్యులు ఖంభం విజయరామిరెడ్డి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి చెంచలబాబు యాదవ్ తదితరులు పాల్గొన్నా

## పండు ముసలవ్వతో రాజకీయం

**వింజమూరు మేజర్ న్యూస్** పార్టీ అభ్యర్థి దగ్గర పరపతి కాపాడుకునేందుకు పండు ముసలమ్మ కూడా రాజకీయ నాయకులు ఆమెకు విషయం తెలియకుండానే మీటింగ్ తీసుకెళ్తున్నారు ఈ సందర్భంగా. పల్లా వెంకటమ్మమాట్లాడుతూ కాటేపల్లికి చెందిన బండి కృష్ణారెడ్డి పింఛన్ ఇప్పిస్తానని దుత్తలూరు తీసుకువెళ్లి మెడలో వైఎస్ఆర్సిపి పార్టీ కండువా వేసుకోకపోతే పింఛన్ రాదని చెప్పి మెడలో కండువా వేయించి 200 రూపాయలు డబ్బులు ఇచ్చాడని మరల పింఛన్ ఇంటికి వచ్చి ఇస్తారని చెప్పటంతో అక్కడనుండి గ్రామానికి వచ్చామని తెలిపింది. అక్కడ తీసిన ఫోటోలు వీడియోలు ఫోన్లో పెట్టారని ఆ విషయం తెలిసిన తన కొడుకు నిన్ను మోసం చేశారని తెలిపాడు. ఇదే విషయమై పల్లా పురుషోత్తం మాట్లాడుతూ రాజకీయ లబ్ధి కోసం బండి కృష్ణారెడ్డి తన తల్లిని అడ్డం పెట్టుకున్నాడని తెలిపాడు. గత రెండు సంవత్సరాలుగా అతని వెంటే ఉన్న ఎటువంటి న్యాయం చేయకపోగా ఇటువంటి మోసపూరిత చేర్చకలతో ఎటువంటి లబ్ధి చేకూరదని తెలిపాడు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు

## వాహన తనిఖీలు నిర్వహించిన ఆర్.ఓ. వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్

**నెల్లూరు కార్పొరేషన్( మేజర్ న్యూస్)**సార్వత్రిక ఎన్నికల విధుల్లో భాగంగా నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గం 117 రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్., చెక్ పోస్టు నిర్వహణ బాధ్యతలలో భాగంగా వాహన తనిఖీలను నిర్వహించారు. స్థానిక సాలు చింతల ప్రాంతం, వెంకయ్య స్వామి దేవాలయం మార్గంలో నగరంలోకి వస్తున్న ప్రయాణికుల వాహనాలను, వారి బ్యాగులను ఆర్.ఓ. బుధవారం తనిఖీ చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున మద్యం, నగదు, మారణయుధాలను వాహనాలలో రవాణా చేయడం చట్టరీత్యా నేరం అని ప్రయాణికులకు ఆర్.ఓ. తెలియజేసారు. అక్రమ మద్యం రవాణా, ఓటర్లకు నగదు పంపిణీ వంటి చర్యలపై తగిన ఆధారాలతో మొబైల్ ద్వారా సి విజిల్ యాప్ సహాయంతో ఫిర్యాదు చేయాలని రిటర్నింగ్ అధికారి ప్రజలకు సూచించారు.

ఈ తనిఖీల్లో 3వ నగర పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ శివకృష్ణ బృందం పాల్గొన్నారు

## ఈనెల 14 వరకు ఓటు నమోదుకు అవకాశం

### - 10 గుర్తింపు కార్డులతో ఓటు హక్కు వినియోగించుకోవచ్చు

### - ప్రియదర్శిని కళాశాలలో కౌంటింగ్

### - జిల్లా ఎన్నికల అధికారి హరి నారాయణన్

**నెల్లూరు, (కలెక్టరేట్) మేజర్ న్యూస్** భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఈనెల 14వ తేదీ వరకు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని, అప్పటివరకు వచ్చిన ఓటరు నమోదు దరఖాస్తులను మాత్రమే పరిగణలోకి తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలిపారు. బుధవారం ఉదయం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ విసి హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో ఈనెల 14 వరకు తమకు అందిన ఫామ్ 6, 6ఎ, 8 దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 20,44,815 మంది ఓటర్లు గా నమోదయి ఉన్నారని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో 7971 ఫామ్ 6 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, వీటిని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. మే 13 పోలింగ్ రోజున ఓటరు జాబితాలో చిన్న చిన్న తప్పులు, ఫోటోలు సరిగా లేకపోయినా భారత ఎన్నికల సంఘం సూచించిన పది గుర్తింపు కార్డులో ఏదైనా ఒక గుర్తింపు కార్డు చూపి ఓటు హక్కును వినియోగించుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ పరిధిలోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాలు, ఒక పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కూడా ఈ కళాశాలలోని చేపట్టనున్నట్లు చెప్పారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులందరూ ఎన్నికల సంఘం నిబంధనలను పూర్తిగా అవగాహన చేసుకోవాలని, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలు చేసేందుకు సహకరించాలని కోరారు. వ్యక్తిగత విమర్శలతో పాటు కుల,మతాల ప్రస్తావన లేకుండా ప్రచారం చేసుకోవాలని సూచించారు. అన్ని రాజకీయ పార్టీలకు నామినేషన్ పత్రాలను అందజేశామని, వీటిని క్షుణ్ణంగా పరిశీలించి ఎటువంటి తప్పులు, పొరపాట్లు లేకుండా పూర్తిచేయాలని సూచించారు. భారీ ర్యాలీలు, సభలు, ప్రచారాలకు ముందస్తుగానే సంబంధిత ఆర్వో వద్ద అనుమతి తీసుకోవాలని సూచించారు. ప్రచారంలో వినియోగించే వాహనాలకు కూడా అనుమతులు తీసుకోవాలని చెప్పారు. సోషల్ మీడియాలో ప్రచురించే రాజకీయ పార్టీల, అభ్యర్థుల ప్రకటనలకు ఎం సి ఎం సి నుంచి తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు. తమ పరిధిలోని అన్ని అనుమతులను కూడా ఎటువంటి జాప్యం లేకుండా సకాలంలో మంజూరు చేస్తున్నట్లు, పార్టీల అభ్యర్థులందరూ కూడా ముందస్తు అనుమతులు తీసుకుని జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి పక్కాగా అమలు చేసేందుకు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ లవన్న, సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ సదారావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు వైయస్సార్సీపి నుంచి మురళీధర్ రెడ్డి, జి నారాయణ, టిడిపి నుంచి సురేంద్రబాబు, బిజెపి నుంచి శ్రీనివాస్, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## 33 వ వార్డు వైసిపి నాయకులను పరామర్శించిన పసుపులేటి.



**కావలి మేజర్ న్యూస్**:కావలి పట్టణంలో 33 వార్డుకు చెందిన వైసిపి నాయకులు బొగ్గవరపు వెంకటేశ్వర్లు మంగళవారం రాత్రి అన్నపూర్ణ క్లాత్ మార్కెట్ సమీపంలో ప్రమాదవశాత్తు కింద పడిపోయారు. స్థానికులు ఆయనను ఆనంద వైద్యశాల లో చేర్పించారు. విషయం తెలుసుకున్న కావలి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్ వైద్యశాలకు వెళ్లి చికిత్స పొందుతున్న బొగ్గవరపు వెంకటేశ్వర్లు పరామర్శించారు. అనంతరం మెరుగైన వైద్యం అందించాలని వైద్యుల్ని కోరారు. వీరితో పాటు స్వతంత్ర అభ్యర్థి కార్యకర్తలు ఉన్నారు.

# అధికారుల్నే మీ దగ్గరకు తీసుకువస్తా.

ఆరోపించారు. బాబు షూరిటీ - భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా... నెల్లూరు నగరం 45వ డివిజన్‌లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు నారాయణకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ప్రచార రథంపై ప్రజలకు అభివాదం చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. పెన్షన్ విషయాన్ని వైసీపీ రాజకీయం చేస్తోందని ఆరోపించారు. చంద్రబాబు కానీ...తెలుగుదేశం పార్టీ నాయకులు కానీ...1వతేదీ పెన్షన్లు ఇవ్వవద్దని చెప్పలేదన్నారు. ఖచ్చితంగా 1వతేదీనే పింఛన్లు ఇవ్వాలని చెప్పామని...అలాగే వృద్ధులకి వాళ్ల ఇంటికే వెళ్లి పింఛను ఇవ్వాలన్నారు. ఖజానాలో డబ్బులు లేక...1వతేదీ ఇవ్వలేక...ఓడీ తెచ్చుకోలేక...ప్రతీ నెలా ఓడీ తెచ్చుకుంటున్నారని...ఈ నెల రాలేదని...అందుకనే పెన్షన్‌దారులకి పెన్షన్ ఇవ్వలేకపోయారన్నారు. వాలంటీర్లు రాజీనామా చేస్తారన్నది అది వాళ్ల వ్యక్తిగత విషయమని చెప్పారు. దానిపైన నేను ఎలాంటి కామెంట్ చేయనని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే... పెన్షన్ దారుడి ఇంటికే తాము కూడా పెన్షన్ పంపిస్తామని హామీ ఇచ్చారు. ఆత్మకూరు బస్టాండ్ ఆ పరిసర ప్రాంతాల్లో ప్రజలకు ఇళ్ల సమస్య ఉందన్నారు. సార్ ప్రతీ నాయకుడు వస్తున్నాడు...ఏ చెబుతున్నారు...వెళ్లిపోతున్నారే తప్ప...మాకు న్యాయం చేయడం లేదని నా దృష్టికి తీసుకువచ్చారన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం వారి చేతిలో ఉందని...మా చేతిలో లేదన్నారు. మేము అధికారంలోకి రాగానే...మీ ఇంటి వద్దకే అధికారుల్ని తీసుకువచ్చి సమస్యను పరిష్కరిస్తానని ప్రజలకి హామీ ఇచ్చారు. సర్వేపల్లి కాలువ, పెన్నా రివర్ వద్ద ఉన్న కట్టను కొట్టేసిందంతా వైసీపీ వాళ్లేనని ఆరోపించారు. ఇవన్నీ అలా కొట్టేయకూడదని...అందరితో సంప్రదింపులు జరిగిన తరువాతే చేయాలన్నారు. అమరావతి రాజధాని ల్యాండ్ పుల్లింగ్ చేయాలని అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 2015 జనవరి 1 జీవో ఇస్తే... 2015 ఫిబ్రవరి 15వతేదీకి కేవలం 54 రోజుల్లో 34వేల ఎకరాల్లో ల్యాండ్ పుల్లింగ్ ద్వారా ప్రభుత్వానికి చేసి పెట్టారని గుర్తు చేశారు. అది ఒక్క చిన్న లిటికేషన్ లేకుండా చేశారన్నారు. ఉదయం ఆరు నుంచి రాత్రి 12 గంటల వరకు అధికారులను తీసుకెళ్లి డోర్ టూ డోర్ తిరగడం జరిగిందన్నారు. దాదాపు 29వేల మంది రైతుల్ని సంప్రదించి వారికి క్షుణ్ణంగా వివరించడం జరిగిందన్నారు. ఇది ప్రపంచంలోనే ఓ రికార్డ్ అని అన్నారు. 2014 నుంచి 2019 వరకు నేను మంత్రిగా ఉన్న సమయంలో ఒక్క ఇల్లు కూడా కొట్టలేదన్నారు. ఖచ్చితంగా వచ్చేది మన ప్రభుత్వమే... రాగానే అధికారులందరిని మీ ఇంటి వద్దకు తీసుకువచ్చి...సమస్యను పరిష్కరిస్తానని...అలాగే ప్రతీ పేదవాడికి సొంత ఇల్లు ఉండేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలందరూ సైకిల్ గుర్తుకి ఓటేసి... ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

# మండలంలో పసుపులేటి ఎన్నికల ప్రచారం.

### ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు.

### గ్రామాలను విస్తృతంగా అభివృద్ధి చేస్తాం.

### ఇప్పటికే నిస్వార్థంగా అన్ని గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం.

### పసుపులేటి సుధాకర్ వెల్లడి.



**బోగోలు మేజర్ న్యూస్:**-నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, ఇప్పటికే పదేళ్లుగా గ్రామాల్లో నిస్వార్థంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని పసుపులేటి సుధాకర్ తెలిపారు. కావలి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్ గుడులు, బడుల నుంచి వీధి దీపాల వరకు గ్రామాల్లో ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యంగా తాగునీరు, తుఫానులు, కరోనా వంటి సమయంలో ఇంటింటికి నిత్యావసర సరుకులు అందించామని తెలిపారు. బోగోలు మండలం ఎస్జీ%ఎ%వి కండ్రిక లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు పసుపులేటి సుధాకర్. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పార్టీలకు అతీతంగా సుధాకర్ ని గెలిపించుకు తీరుతామని గ్రామస్తులు తెలిపారు. అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ పార్టీలు తమ గ్రామాలను పట్టించుకోక పోయిన పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున పసుపులేటి సుధాకర్ తమ గ్రామాల్లో పర్యటించి తమకు కావాల్సిన వసతులు ఏర్పాటు చేశారని గ్రామస్తులు అన్నారు. రానున్న ఎన్నికల్లో కచ్చితంగా సుధాకర్ ని గెలిపించుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ కావలి నియోజకవర్గం లో అభివృద్ధి కోసం తాను అహర్నిశలు కష్టపడతామన్నారు. ప్రధానంగా గ్రామస్థాయిలో సమస్యలను తెలుసుకుని ఆయా సమస్యల పరిష్కారానికి వెంట వెంటనే కృషిచేస్థానన్నారు. ప్రతి ఒక్కరికి తాగు, సాగు నీరు అందించేలా చర్యలు చేపట్టి పాడిపంటలు సస్యశ్యామలంగా పండేలా చూస్తానని వెల్లడించారు సుధాకర్. ఈ కార్యక్రమంలో పసుపులేటి సుధాకర్ సోదరుడు పసుపులేటి వెంకటేశ్వర్లు అభిమానులు కార్యకర్తలు గ్రామస్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైసీపీలో చేరిన కావలి రూరల్ మండలం టిడిపి కార్యకర్తలు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి రూరల్ మండలం మన్నగిదిన్నె పంచాయతీ కొండాయిగారి పాలెం తెలుగుదేశం పార్టీ వందమంది టీడీపీ కార్యకర్తలు వైఎస్ఆర్సిపి లో చేరడం జరిగింది ఎన్నికల ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో కావలి నియోజకవర్గం లో టిడిపి బలహీనపడుతుంది. ముఖ్యంగా కావలి రూరల్ మండలం లో టిడిపి పార్టీని వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మనవి దీన్ని సర్పంచ్ చలంచర్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీకి చెందిన ఉప్పల కిరణ్ ,మన్యం వెంకటకృష్ణ, మాల్యాద్రి ఉప్పాల రమేష్ పలువురు కార్యకర్తలు బుధవారం కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డిని కావలి నియోజకవర్గం గెలిపించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం బోర్డు మెంబర్ కేతిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ కాట శ్రీనివాస్ రెడ్డి, చలంచర్ల వినయ్ రెడ్డి, యానాదిరెడ్డి ,గోవింద్ రెడ్డి, మాజీ జడ్పిటిసి కందుల శ్రీనివాస్, జేసీసీ కన్వీనర్ నాగన్న శ్రీనివాసులు, అమరా వేదగిరి తదితరులు.

# పాత తరం కొత్తనీరు కలయికతో కలిసికట్టుగా పనిచేసి టిడిపిని గెలిపించండి.

### ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్



**ఉదయగిరి మేజర్ న్యూస్.** పాత తరం కొత్తనీరు కలయికతో కలిసికట్టుగా పనిచేసి తెలుగుదేశం పార్టీని ఉదయగిరి నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 1982 నుండి తెలుగుదేశం పార్టీలో పనిచేసిన పతి సైనికుడిని నేను గుర్తించి వారికి అధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందన్నారు. మీ కష్టం వల్లనే మేము ఇక్కడ ఉన్నామని మీరు లేకపోతే మేము లేమన్నారు. చిన్నచిన్న విభేదాలను పక్కనపెట్టి పార్టీ విజయానికి కష్టపడాలన్నారు. క్షేత్రస్థాయి నుండి పార్టీని బలోపేతం చేసే దానికి కావాల్సిన వనరులు పార్టీ ప్రధాన కార్యాలయంలో ఉన్నాయని అవసరమైన వారు వచ్చి తీసుకువెళ్లారన్నారు. బూత్ కన్వీనర్ లో కష్టపడి పని చేయాలన్నారు. నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించాలన్నారు. తెలుగుదేశం కార్యకర్తకి ఎలాంటి కష్టం వచ్చినా నేను అండగా ఉంటాను అన్నారు. కచ్చితంగా అత్యధిక మెజార్టీతో గెలవాలని గెలిస్తేనే మెట్ట ప్రాంతం మైన ఉదయగిరి రాష్ట్రం బాగుపడుతుందన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరు ఒక సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## అంగన్వాడి కేంద్రాల పనివేళలు మార్పు -సిడిపివో సునీలత



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా ప్రభుత్వ ఆదేశాల మేరకు అంగన్వాడీ కేంద్రాల పనివేళలు గురువారం నుండి మార్చామని ఆత్మకూయు ఐ సి డి ఎస్ సిడిపివో పి. సునీలత పేర్కొన్నారు. ఈనెల 4వ తేదీ నుండి మే 31వ తేదీ వరకు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు మాత్రమే అంగన్వాడీ కేంద్రాలు పని చేస్తాయని సునీలత తెలిపారు. మధ్యాహ్నం భోజనానంతరం చిన్నారులను ఇళ్లకు పంపిస్తారని ఆమె వివరించారు. కేంద్రాల్లో త్రాగునీరు, ఓ ఆర్ ఎస్ పాకేట్లను అందుబాటులో ఉంచుతామని సిడిపివో పేర్కొన్నారు. మే 1వ తేదీ నుండి అంగన్వాడీ కార్యకర్తలు, మే 16నుండి 30వ తేదీ వరకు అంగన్వాడీ సహాయకులు వేసవి సెలవులు వినియోగించుకోవచ్చని సునీలత తెలిపారు. ఆ అంశాలను అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు, చిన్నారుల తల్లులు, గర్భిణీలు, బాలింతలు గమనించాలని సునీలత కోరారు.

## ఆత్మకూరు కాంగ్రెస్ అభ్యర్థిగా 'చేవూరు "



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి గా సీనియర్ నాయకుడు, ఈ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్, ఏ పీసీసీ ప్రధాన కార్యదర్శి చేవూరు శ్రీధర్ రెడ్డి ఎంపికయ్యారు. ఈ మేరకు పీసీసీ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల ప్రకటించారు. మూడున్నర దశాబ్దాల కాలంగా శ్రీధర్ రెడ్డి కాంగ్రెస్ విద్యార్థి, యువజన విభాగాల నాయకుడుగా పనిచేసి 20 ఏళ్లుగా కాంగ్రెస్ లీడర్ గా వ్యవహరిస్తున్నారు. ఆయన అనాదిగా వై ఎస్ ఆర్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడు కాగా వై ఎస్ ఆర్, రాజీవ్ గాంధీల విగ్రహాలు ఆత్మకూరులోని బస్టాండ్ లో స్వంతంగా ఏర్పాటు చేశారు. 2019 ఎన్నికల్లో ఆత్మకూరు కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీధర్ రెడ్డి పోటీ చేశారు. అపార రాజకీయానుభవం కలిగిన శ్రీధర్ రెడ్డి ఈ నియోజకవర్గం పట్ల మంచి అవగాహన, సంబంధాలు కలిగి ఉన్నారు. ఆయన ఈ ఎన్నికల్లో పోటీకి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపిక కావడం పట్ల ఆ పార్టీ శ్రేణులు, మిత్రులు, బంధువులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## ఇంటింటా పెన్షన్‌పంపిణీకి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలి -టిడిపి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** పెన్షన్లు ఇంటింటా పంపిణీ చేసేలా వాలెంటీర్లకు ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు చేయాలని ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి అధికారులను కోరారు. బుధవారం ఆయన ఆధ్వర్యంలో టిడిపి నాయకులు స్థానిక ఆర్డీవో కె.మధులత, ఎంపిడివో బాలాజీనాయక్, మున్సిపల్ కమీషనర్ షేక్ ఫజులుల్లాలకు వినతిపత్రాలు అందజేశారు. ఎలక్షన్‌కమీషన్ ఆదేశాలతో వాలెంటీర్లను ప్రక్కనపెట్టినందున అన్నిరకాలా పెన్షన్‌లను లబ్దిదారులకు వారి ఇళ్ళవద్దకే వెళ్ళి పంపిణీ చేసేలా ఏర్పాట్లు గావించాలని చంద్రారెడ్డి అధికారులను కోరారు. ఎలక్షన్‌కమీషన్ నిర్ణయం ఎవరికైనా శిరోధార్యమని, అయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు అనివార్యమని వారు అధికారులకు వివరించారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం ప్రధానకార్యదర్శి పల్లవోలు జయాకర్, జిల్లా తెలుగుయువత నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, టిడిపి మున్సిపల్ క్లస్టర్ ఇన్‌చార్జ్ తోడేటి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించండి...ఆశీర్వదించండి.... జగన్‌నన్నను సిఎంను చేయండి-ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ప్రజలందరూ ఆదరించండి, ఆశీర్వదించండి, మళ్ళీ జగనన్నను ముఖ్యమంత్రిని చేయండి, మరింతగా ప్రయోజనం పొందండి అంటూ ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి కోరారు. గురువారం ఆత్మకూరు పట్టణంలోని 4వవార్డు పరిధిలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తమ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో ఆయన వార్డుపరిధిలోని అన్ని ప్రాంతాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తమ ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమపథకాలు, ప్రజలకు చేకూర్చిన ప్రయోజనాలు తదితరాలను ఆయన ప్రజలకు వివరిస్తూ ఈ ఎన్నికల్లో ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేయనున్న తనను, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీచేయుచున్న వేణంబాక విజయసాయిరెడ్డికి అందరూ ఓట్లేసి విజయం చేకూర్చాలని ఆయన కోరారు. ఆత్మకూరు ప్రజలు మరోమారు తనను ఆదరించి సేవచేసే అవకాశం కల్పించాలని విక్రమ్‌రెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్



చిల్లూరు ఆదిశేషయ్య, మున్సిపల్ వైస్‌చైర్మెన్లు డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్‌రెడ్డి, షేక్ సర్దార్, 4వవార్డు కౌన్సిలర్ కోడూరు కౌసల్యమ్మ, వైసిపి నాయకులు కేతా రవికుమార్‌రెడ్డి, తోడేటి మణి, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అభ్యర్థులు ఆనం, వేమిరెడ్డిలను కలిసిన బిజెపినేత కంది





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:**నెల్లూరు పార్లమెంట్, ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గాల తెలుగుదేశం అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డిలను బుధవారం ఆత్మకూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కంది మల్లికార్జునరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగుదేశం, జనపేన, బిజెపిలు పొత్తుతో ఎన్నికల్లో కొనసాగనున్న విషయం తెల్సిందే. గురువారం ఆత్మకూరులో తెలుగుదేశం అభ్యర్థులతో బిజెపి అభ్యర్థులు ఆత్మీయసమావేశం నిర్వహించనున్నారు. ఈనేపద్యంలో మల్లికార్జునరెడ్డి వేమిరెడ్డి, ఆనంలను కలిసి ఇరువురునేతలను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. ఎన్నికల ఉమ్మడి ప్రచారాలు, వ్యూహాలు తదితర అంవాల గురించి మల్లికార్జునరెడ్డి వేమిరెడ్డి, అనంలు మాట్లాడారు.

# ప్రశాంత్ రెడ్డికి బ్రహ్మరథం

**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డికి బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని జొన్నవాడ పెనుబల్లి గ్రామ ప్రజలు బుధవారం నాడు బ్రహ్మరథం పట్టారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి జొన్నవాడ పెనుబల్లి గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. తొలుత జొన్నవాడ గ్రామంలో సర్పంచ్ కందికట్ల పెంచలయ్య, నాయకులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి కార్యకర్తలు ప్రశాంత్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి పూల వర్షం కురిపించారు. మహిళలు పెద్ద ఎత్తున కర్పూర హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. జొన్నవాడ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భారీగా గజమాలను క్రేన్ సహాయంతో ప్రశాంత్ రెడ్డికి వేశారు. జొన్నవాడ గ్రామం మొత్తం రోడ్ షోలో ప్రశాంత్ రెడ్డి పాల్గొంటూ మహిళలు పలకరిస్తూ అభివందనం తెలిపారు. తర్వాత పెనుబల్లి గ్రామంలో రోడ్ షోకు తెలుగుదేశం జనసేన బిజెపి నేతలు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామం మొత్తం జరగగా దారి పొడవున పూల వర్షం కురిపించారు. వేమిరెడ్డి దంపతులు జిందాబాద్, చంద్రబాబు నాయుడు జిందాబాద్ అంటూ నినాదాలు తో హోరెత్తించారు. ఈ రోడ్ షోలో గొల్లనపల్లి ఉమామహేశ్వరరావు, పురిని హరనాథ్ ,ముంగర సుధాకర్, గద్దె నరసింహారావు, సింగిరి ప్రసాద్, కొత్తపట్నం వెంకటరత్నం,





సుబ్బారావు, కందికట్టు పెంచలయ్య, భద్రయ్య, కొత్తపట్నం ప్రసాద్, బాలకోటయ్య, సింగిరి పవన్ కళ్యాణ్, గద్దె శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు

## "ఆనం" విజయం ఆత్మకూరు అభివృద్ధికి సోపానం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆనం రామనారాయణరెడ్డి విజయం సాధిస్తే ఆత్మకూరు అభివృద్ధి ఖాయమవుతుందని, ఆయన గతంలో సాధించిన అనూహ్య అభివృద్ధిని అందరూ గుర్తించి ఆయనకు ఈఎన్నికల్లో ఓట్లేసి విజయం చేకూర్చాలని ఆత్మకూరు పట్టణంలోని తెలుగుదేశం బిసి నాయకుడు దాసరి మధుసూధన్‌రావు ప్రజలను కోరారు. స్థానిక 4వవార్డు పరిధిలోని తెలుగుదేశం బిఎల్‌ఏలు కాపా వెంకటసుబ్బయ్య, మునగల వెంకటరమణల ఆధ్వర్యంలో మధుసూధనరావు తదితరులు "బాబుష్యూరిటి-భవిష్యత్తు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్‌సిక్స్ అంశాల కరపత్రాలను ఇంటింటికి అందజేసి వాటిని గురించి ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో అరాచక, రాజ్యాంగవిరుద్ధ, అభివృద్ధి రహిత పాలన సాగుతుందని, చంద్రబాబునాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడుతుందని, అందరూ పరిస్థితిని ఆలోచించుకోవాలని, నెల్లూరు టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డిలకు ఓట్లేసి అఖండవిజయం చేకూర్చాలని, ఆత్మకూరు మరింతగా అభివృద్ధి చెందే అవకాశం ఇవ్వాలని, ఆనం విజయం సాధించాక నియోజకవర్గంలో అనూహ్య అభివృద్ధి సాధిస్తారని, చిరకాలప్రజల కోరికలైన నడికుడి-శ్రీకాళహస్తి రైలుమార్గం, సమగ్రసోమశిల, పరిశ్రమల స్థాపన్గానం సంజీవరెడ్డి సోమశిల హైలెవల్‌కెనాల్



నిర్మాణం,రోడ్లు నిర్మాణాం, అసంపూర్తిభవనాలు పూర్తిచేయడం జరుగుతుందని మధుసూధనరావు ప్రజలకు వివరించారు. అన్నివర్గాల ప్రజలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, నిరుద్యోగయువత,, ప్రధానంగా మహిళలు తదితరులంతా ఆనం రామనారాయణరెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలకు సైకిల్‌గుర్తుపై ఓట్లు వేసి ఘనవిజయం చేకూర్చాలని మధుసూధనరావు కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు దాసరి బాలకృష్ణ, బాషా, ఇమ్మడిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో టిడిపి,బిజెపి ఆత్మీయసమావేశం నేడే



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులోని రవిజేతకళ్యాణమండపంలోని తెలుగుదేశం పార్టీ ఎన్నికల కార్యాలయంలో గురువారం ఉదయం 10గంటలకు టిడిపి,బిజెపి నేతల ఆత్మీయసమావేశం జరుగుతుందని నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కంది మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో నెల్లూరు పార్లమెంట్, ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గాల టిడిపి ఉమ్మడి కూటమి తరపున పోటీచేస్తున్న తెలుగుదేశం అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డిలు, తమ పార్టీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కర్నాటి ఆంజనేయరెడ్డిలు హాజరవుతారని మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. ఈసమావేశానికి నియోజకవర్గంలోని బిజెపి బూత్, శక్తికేంద్రాల ప్రతినిధులు, మండల,జిల్లా,రాష్ట్ర బిజెపి నాయకులు, కార్యకర్తలు, వివిద మోర్చాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మల్లికార్జునరెడ్డి కోరారు.

## ముస్లింల ద్రోహి జగన్మోహన్ రెడ్డి ఎలాంటి న్యాయం ముస్లిం లకు జరగలేదు .



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించి ముస్లింలు మాట్లాడారు. వారు మాట్లాడుతూ ముస్లింలకు ఎలాంటి అభివృద్ధి జరిగినా సంక్షేమ పథకాలు అందిన అది తెలుగుదేశం ప్రభుత్వంలో మాత్రమే అని వారు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ముస్లింల ద్రోహి అని ముస్లింలకు ఉన్న అన్ని పథకాలను వారికి దూరం చేశారని ముస్లింల సంక్షేమానికి ఎలాంటి కృషి చేయలేదని తెలిపారు. ముస్లింల కు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందించిన అభివృద్ధికి కృషి చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని తెలుగుదేశాన్ని అధికారంలోకి రావడానికి తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు. దుల్హన్ పథకం, రంజాన్ తోఫా వంటి అనేక పథకాలు ను ముస్లింలకు వైసీపీ ప్రభుత్వం దూరం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014లో తెలుగుదేశం బిజెపి ముత్తు ఉండడం జరిగిందని బిజెపి ఇప్పుడు కొత్తగా టిడిపి తో కలవడం వల్ల మాకు ఎలాంటి ఇబ్బంది లేదని ముస్లింలకు అండగా ఎప్పుడు తెలుగుదేశం పార్టీ ఉంటుందని వారు తెలిపారు. జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అలాగే కావలి నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డిని ముస్లింలు అత్యధిక మెజార్టీతో గెలిపించి వారికి తోడుగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలిటీడీపీ పట్టణ మైనార్టీ అధ్యక్షులు రహీం మైనార్టీ ప్రధాన కార్యదర్శిఅసిఫ్, రాష్ట్ర మైనార్టీ సెల్ సెక్రెటరీ మస్తాన్, ఖాదరబాషా, తదితరులు పాల్గొన్నారు.

## వధువును ఆశీర్వదించిన ఎమ్మెల్యే మేకపాటి



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఏఎస్ పేట మండలం దూబగుంట వైఎస్సార్సీపీ నాయకులు శింగారెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి, వసంత దంపతుల కుమార్తె సోనియా రెడ్డి వివాహ నలుగుకు ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి హాజరై నూతన వధువు సోనియారెడ్డిని ఆశీర్వదించారు బుధవారం దూబగుంటకు వైఎస్సార్సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులతో హాజరైన ఎమ్మెల్యే మేకపాటి నూతన వధువును ఆశీర్వదించి కుటుంబసభ్యులకు శుభాభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఆత్మకూరు ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి దివంగత డాక్టర్ వింజం దొరసానమ్మ మెమోరియల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ ప్రణీత్ మండల జెసిఎస్ కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి తదితరులు ఉన్నారు

# ఆడపడుచు గా ఆశీర్వదించండి



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** ఆడపడుచు గా తనను భావించి అందరూ ఆశీర్వదించాలని కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి కోరారు. మండలంలోని జొన్నవాడ, పెనుబల్లి గ్రామాల్లో బుధవారం నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ తనకు జొన్నవాడ లో వెలసియున్న కామాక్షితాయిపై భక్తి ఎక్కువని ఇక్కడ తనను ప్రజలు గెలిపిస్తే అభివృద్ధి పూర్తిస్థాయిలో చేస్తానని హామీ ఇచ్చారు. జొన్నవాడ సర్పంచ్ కందికట్టు పెంచలయ్య ఇక్కడ సమస్యలు తెలిపారని నన్ను శాసన సభ్యురాలుగా, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని పార్లమెంట్ సభ్యులుగా గెలిపిస్తే వాటిని తీరుస్తామని తెలిపారు. గ్రామంలోని బిసి, ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. హరిజన, గిరిజన కాలనీలను పట్టణాలుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. రైతులకు వడ్లు ఆరబోసుకునేందుకు కల్లాలు కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అంటేనే అభివృద్ధిని ఆయనను ముఖ్యమంత్రిగా చేసుకొని అభివృద్ధి పథంలో నడిపించుకుంటామన్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్డీఏలో ఉన్నందువలన కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఎంతో ముందుకు వెళ్ళవచ్చు అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్ రెడ్డి మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని విమర్శించారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిచి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేస్తే రాష్ట్రము అభివృద్ధి పదంలో నడుపుతామన్నారు. ఎప్పుడు అబద్ధాలతో పబ్బం గడుక్కునే వైఎస్ఆర్సిపి ఇప్పుడు మరో కొత్త అబద్ధంతో ముందుకు వచ్చిందని తెలిపారు. మార్చి 31వ తేదీ పింఛన్లు పంపిణీ వాలంటీర్ల ద్వారా వద్దని ఎన్నికల కమిషన్, హైకోర్టు చెబితే మార్చి 28వ తేదీ సాక్షి దినపత్రిక లో ఏప్రిల్ మూడవ తేదీ పైన పెన్షన్లు వస్తాయని రాశారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా అవ్వ తాతల ఇంటికి పెన్షన్లు పంపిణీ చేయకుండా తెలుగుదేశం పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ఖజానా లోని 13 వేల కోట్ల రూపాయలను తన సొంత కాంట్రాక్టర్లకు ఇచ్చి ప్రస్తుతం డబ్బు లేక ఆ నిందను తెలుగుదేశం పార్టీకి మీద నెట్టడం వైఎస్ఆర్సిపి వికృత వైఖరి స్పష్టం అవుతుందన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అవ్వతాతలకు నెలకు 4000 రూపాయలు పెన్షన్ వారి ఇంటి వద్దకు ప్రతి నెల ఒకటో తేదీన చేర్చే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ని, పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎర్రం రెడ్డి గోవర్ధన్ రెడ్డి, పుట్ట లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు, సూరా శ్రీనివాసరెడ్డి, చెముకుల కృష్ణ చైతన్య, బత్తల హరికృష్ణ, ఎంవి శేషయ్య, నెల్లూరు ప్రభాకర్ రెడ్డి, జోగుంట కళ్యాణ్, ధనలక్ష్మి, రంగనాథం, సురేష్ రెడ్డి, ద్వారకనాథ్ రెడ్డి, ఉమామహేశ్వరరావు, శ్రీధర్ శర్మ, కందికట్టు పెంచలయ్య, ముంగర సుధాకర్, సింగరి ప్రసాద్, సింగిరి పవన్ కళ్యాణ్, గద్దె నరసింహారావు, ఉప్పల మహేంద్ర, గోపి, సురేంద్ర, తిక్కవరపు మల్లారెడ్డి, పెద్దబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రత్నం సార్..లేని లోటు తీర్చలేనిది...

**- దివంగత కేవీ రత్నం సంస్మరణ సభలో మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**

**- స్వర్గీయ రత్నం చిత్రపటానికి ఘన నివాళులు**



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**నెల్లూరులోని ధనలక్ష్మీపురంలో...రత్నం విద్యా సంస్థల అధినేత..స్వర్గీయ కేవీ రత్నం సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పాల్గొన్నారు. ముందుగా ఆయన రత్నం సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా విద్యా రంగానికి ఆయన సేవలను స్మరించుకున్నారు. జిల్లాకు కార్పొరేట్ విద్యను పరిచయం చేసిన విద్యా సంస్థల దిగ్గజం కొర్రపాటి వెంకటరత్నం మన మధ్య లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రత్నం సార్ లేని లోటు తీర్చలేనిదన్నారు. రత్నం సార్ ఆత్మకు శాంతి చేకూర్చాలని...సార్ కుటుంబ సభ్యులకి ఆత్మస్థైర్యాన్ని, మరో ధైర్యాన్ని కల్పించాలని భగవంతుడుని ప్రార్థించినట్లు నారాయణ తెలిపారు. నారాయణ వెంట నారాయణ విద్యా సంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనూరాధ, తదితరులు ఉన్నారు.

# సివిఆర్ మధురానగర్ నుంచి 33 కుటుంబాలు టిడిపిలోకి.

**సాదరంగా ఆహ్వానించిన మాజీ మంత్రి సోమిరెడ్డి.**



**ముత్తుకూరు ఏప్రిల్ 3( మేజర్ న్యూస్)** మండల కేంద్రంలోని సివిఆర్ మధురానగర్ నుంచి 33 కుటుంబాలు బుధవారం ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఆ పార్టీ నియోజకవర్గ మత్స్యకార కమిటీ విభాగం అధ్యక్షుడు అక్కయ్య గారి ఏడుకొండలు ఆధ్వర్యంలో ఈ కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నాయి. నెల్లూరులోని వేదయపాలెంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నివాసంలో ఆయన సమక్షంలో పార్టీ కండువాలు కప్పుకున్నారు. పార్టీలో చేరి వారందరికీ మాజీ మంత్రి సోమిరెడ్డి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారందరికీ టిడిపి తరఫున మాజీ మంత్రి సోమిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నేపథ్యంలో కంటైనర్ టెర్మినల్ పోరాటాన్ని కొనసాగించాలని గ్రామస్తులకు మాజీ మంత్రి సోమిరెడ్డి సూచించారు. పదివేల మంది కార్మికులు వీధిన పడ్డారని మాజీ మంత్రి సోమిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీలోకి వచ్చిన కుటుంబాలకు అధికారంలోకి వచ్చాక ప్రాధాన్యత ఉంటుందని మాజీ మంత్రి భరోసా కల్పించారు. భారీ సంఖ్యలో పార్టీలో చేరిన వారందరిని మంత్రి అభినందించి మత్స్యకార కమిటీ విభాగం అధ్యక్షులు అక్కయ్య గారిని ప్రోత్సహిస్తూ ఆయన నాయకత్వాన్ని మెచ్చుకున్నారు.

# దుత్తలూరు మండలం లో తేదేపా కి షాక్.

**ఉదయగిరి మేజర్ న్యూస్.**రోజు రోజుకి తెదేపా నుండి వై సీ పి లోకి పెరుగుతున్న వలసలులిదుత్తలూరు మండలం రాచవారి పల్లి సర్పంచ్ నంబూరి రోశిరెడ్డి నక్క మల్లికార్జున ఆద్వర్యం లో గ్రామానికి చెందిన తెదేపా నాయకులు పలిచెట్టి రమణయ్య, ముత్తం నాగేశ్వర రావు ఆద్వర్యం లో మండల కేంద్రమైన దుత్తలూరు పార్టీ ఆఫీస్ లో ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజ గోపాల్ రెడ్డి గారి సమక్షంలో తేదేపా నుండి వై సీ పి లో చేరారు పార్టీ లో చేరిన వారికీ మేకపాటి రాజగోపాల్ రెడ్డి గారు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీ లో చేరిన వారికి తగిన ప్రాధన్యత కల్పిస్తామని మేకపాటి రాజ గోపాల్ రెడ్డి గారు తెలిపారు ఈ కార్యక్రమంలో దుత్తలూరు మండల పార్టీ అధ్యక్షులు దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి నాయకులు నంబూరి వెంకట సుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి, రమణారెడ్డి, నక్కా మల్లికార్జున, బడే మాల్యాద్రి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే దేశాభివృద్ధి- డాక్టర్ కంచర్ల



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ప్రతి ఒక్కరూ బాగా చదువుకొంటే ఉన్నత శిఖరాలు అధిరోహించగలరని విద్యతోనే దేశాభివృద్ధి చెందుతుందని హైదరాబాదులోని గ్లోబల్ హాస్పిటల్స్ అధినేత రెయిన్ బో హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కంచర్ల రవీంద్రనాథ్ డాక్టర్ కంచర్ల రమేష్ లు తెలిపారు ఈ మేరకు బుధవారం తమ స్వగ్రామమైనఏఎస్ పేట మండలంలోని చిరమణ గ్రామానికి వచ్చారు ఈ సందర్భంగా గ్రామంలోని దివంగత కంచర్ల శేషయ్య నాయుడు మెమోరియల్ జడ్పీ హైస్కూల్ కంచర్ల సరోజనమ్మ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలించారు ఈ సందర్భంగా జడ్పీ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పాఠశాలకు కుర్చీలు ఇన్వర్టర్ స్టేజి పునర్నిర్మాణం చేయించాలని కోరడంతో వెంటనే స్పందించిన డాక్టర్ కంచర్ల రవీంద్రనాథ్ పాఠశాలకు అవసరమైన అన్ని వసతులను తమ సొంత నిధులతో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు పాఠశాలకు అడిగిన పనులను త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వం అందజేస్తున్న మందులతో పాటు ఇంకా అవసరమైన మందులను తమ వంతుగా అందజేస్తామని తెలిపారు ఇప్పటికే గ్లోబల్ హాస్పిటల్స్ రెయిన్ బో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో వైద్య పరికరాలను వివిధ సామాగ్రిని హాస్పిటల్ నిర్మాణానికి స్థలాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు ఈ మేరకు హాస్పిటల్ ఆవరణలో సమావేశ గదిని నిర్మించాలని కోరడంతో త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు ఈ మేరకు వారు మాట్లాడుతూ విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు ఈ సందర్భంగా పి హెచ్ సి వైద్యాధికారులు డాక్టర్ జ్యోతి రాణి డాక్టర్ నాగ వినుత హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం లను శాలువాలు కప్పి పూలమాలతో సత్కరించారు అలాగే గ్లోబల్ రెయిన్బో హాస్పిటల్ అధినేతలు డాక్టర్ కంచర్ల రవీంద్రనాథ్ కంచర్ల రమేష్ లను శాలువాలు కప్పి బొకేలను అందజేశారు ఈ కార్యక్రమంలో కంచర్ల రమాధర్ నాయుడు ఉప్పుగండ్ల అంకయ్య చౌదరి కే సురేంద్ర గ్రామస్తులు పాల్గొన్నారు

## భగ్గున మండే ఎండలకు జాగ్రత్తలు పాటించాలి:

## తహాశీల్దారు గోపికృష్ణ



**చేజర్ల, మేజర్ న్యూస్ :**సూర్యుడి ప్రతాపం రోజురోజుకు భారీగా ఉండడంతో ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలని తహశీల్దారు గోపికృష్ణ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం పత్రికా ప్రకటనతో ఆయన వివరించారు. సాధ్యమైనంత వరకు చల్లని ప్రదేశంలో ఉండడంతో పాటు కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు.అదేవిధంగా మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు ఎండలో తిరగొద్దన్నారు తెలిపారు.త్రాగునీరు కొబ్బరి నీరు చల్లని మజ్జిగ తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదన్నారు. వడదెబ్బకు గురికాకుండా చల్లని గాలి అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.భానుడి తీవ్రతకు తగు జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని మండల ప్రజలను కోరారు.

# రాబోవు ఎన్డీఏ కూటమికి ఊహకందని అద్భుత మైన మెజారిటీ లభిస్తుంది.

### ఈ 40 రోజులు ఒక యుద్ధంలో కష్టపడి పని చేయండి..

### బిరదవోలు సభలో200 కుటుంబాల చేరిక..

### మాజీ మంత్రి సోమిరెడ్డి..



**పొదలకూరు(సూర్య) మేజర్ న్యూస్..**సర్వేపల్లి లో తెలుగుదేశం పార్టీ వేవ్ కనిపిస్తుందని, ఎన్డీఏ కూటమికి రోజు రోజుకి ప్రజా ఆదరణ పెరుగుతుందని మాజీమంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని బిరదవోలు గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రచార సభలో సోమిరెడ్డి సమక్షంలో వెన్నపూస రమణారెడ్డి, వెన్నపూస శ్రీనివాసులురెడ్డి,రావుల శ్రీనివాసులు గౌడ్, సుధాకర్ గౌడ్ యత్తపు. వెంకటరెడ్డి, భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో 200 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరిని పార్టీ కండువా కప్పి సాదరంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శృతి రెడ్డి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బిరుతవోలు, ముత్యాల పాలెం కళ్యాణపురం లో ఇంటింటికి తిరిగి ప్రచారాన్ని నిర్వహించారు. బిరదవోలు గ్రామంలో సోమిరెడ్డికి అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు.పెద్ద ఎత్తున ప్రజలు పూలు చల్లి, డప్పు వాయిద్యాలు, తప్పెట్లు, బాణాసంచా కాలపులతో భారీగా తరలివచ్చిన జన సందోహం మధ్య అట్టహాసంగా కొనసాగిన సోమిరెడ్డి ఎన్నికల ప్రచారం సాగింది.వైసీపీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్న వెన్నపూస రమణారెడ్డి మాట్లాడుతూ మంత్రి కాకాణి తమని అవమానించి నిర్లక్ష్యంగా వ్యవహరించాడని గ్రామాల్లో అరాచకాలు సమస్యలను సృష్టించి తమాషా చూస్తున్నారని విమర్శించారు.మరో నాయకుడు మాజీ సర్పంచ్ వెన్నపూస శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ మంత్రి కాకాణి నిద్రలేచిన నుంచి చాడీలు మాటలు వింటూ కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని, ఆయన చీము నెత్తురు లేని విషమని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.గత స్థానిక సంస్థల ఎన్నికల జరిగిన తర్వాతనే సోమిరెడ్డి ఎప్పుడో గెలిచారని, సోమిరెడ్డికి 25 వేల పైన మెజారిటీ వస్తుందని ,25 వేల లోపు మెజారిటీ వస్తే అది మెజారిటీ కాదన్నారు. అనంతరం మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి లో ఎంతోమందిని జైలుకు పంపించిన ఘనత మంత్రి కాకాణికే దక్కుతుందన్నారు .వారి ఉసురు ఊరికే పోదని అది వెంటాడుతుందన్నారు. పొదలకూరు లోని పాముల వీధికి చెందిన ఎరుకుల వారికి టిడిపి నాయకులతో 2019 లో ఫోటో దిగారని, ఎస్టీ కుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా వారి ఉద్యోగ ఉపాధి అవకాశాలను పొట్టన పెట్టుకున్నారన్నారు. తాను ఎన్నో ఏళ్ల నుంచి అపరిష్కృతంగా ఉన్న కండలేరు ఎడమ కట్టు కాలువ లిఫ్టు ఇరిగేషన్, దక్షిణ కాలువ సైఫన్ నిర్మించి కొన్ని గ్రామాలకు వేల ఎకరాలకు నీరు ఇచ్చామన్నారు. తాను వదిలేసిన కాలువ పనులను కూడా మంత్రి కాకాణి చేయలేక పోయారన్నారు. దేగ పూడి - బండేపల్లి కాలువ పనులకు మంత్రి కాకాణి కి 10% కమిషన్ ఇవ్వలేదని వారిని పంపించివేసారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తలచూరు మస్తాన్ బాబు బొద్దులూరి మల్లికార్జున్ నాయుడు ముక్కు అయోధ్య రామయ్య గౌడ్ అనిల్ కుమార్ ఆదాల సుగుణమ్మ గూడూరు ప్రసన్న పులిపాటి వెంకటరత్నం నాయుడు వెన్నపూస కృష్ణారెడ్డి మోదేపల్లి వెంకటేశ్వర నాయుడు ఎత్తపు వెంకటరెడ్డి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బీసీలకు పెద్దపీట వేసింది తెలుగుదేశం



### బీసీలు ఐక్యంగా కృషి చేయాలి

### ఉదయగిరి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కాకర్ల

రాష్ట్రంలో బీసీలకు పెద్ద పీట వేసి తగిన ప్రాధాన్యత కల్పించిన పార్టీ తెలుగుదేశం అని కనుక బీసీలు అందరు ఐక్యంగా కృషి చేసి తెలుగుదేశం కు అండగా నిలవాలని నెల్లూరు ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ కోరారు బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సంయుక్తంగా విడుదల చేసిన బీసీ డిక్లరేషన్ పై కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ పెళ్లి కానుక లక్ష రూపాయలకు పెంపు చంద్రన్న బీమా 10 రూపాయలకే పునరుద్ధరణ చట్టబద్ధంగా కుల గణన విద్యా పథకాలు పునరుద్ధరణ శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు బీసీ భవనాలు కమ్యూనిటీ హాల్ నిర్మాణాలు సంవత్సరంలో పూర్తి చేయడం ఒక లక్ష యాభై వేల కోట్లతో సబ్ ప్లాన్ అమలు 10000 కోట్లతో కార్పొరేషన్ ద్వారా రుణాలు బీసీలకు రక్షణ చట్టం ఏర్పాటు తదితర అంశాలను బీసీల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని డెకరేషన్ ను విడుదల చేశారు అని తెలిపారు కావున బీసీ సోదరులందరూ ఐక్యంగా కలిసి తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలని తెలిపారు ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఎమ్మెల్యేగా సురేష్ ను గెలిపించుకోవాలని తెలిపారు గంజాం రాఘవేంద్ర మాట్లాడుతూ బీసీ సంక్షేమానికి చేపట్టే కార్యక్రమాలపై తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలో కృషి చేస్తున్నాయని తెలిపారు వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో బీసీలు అత్యంత దారుణంగా తయారయ్యారన్నారు సమన్యాయం చేశానని ఓట్లు అడగడానికి ఏ ముఖం పెట్టుకుంటారని ఆయన తెలిపారు బీసీలకు ఉన్న రిజర్వేషన్లు తగ్గించి బీసీ పథకాలను కనుమరుగు చేసి మేము సమన్యాయం చేస్తున్నామని తెలుపుకోవడంలో అర్థం లేదన్నారు రాష్ట్రంలో బీసీలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదిగేలా చేసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు చేతివృత్తుల అభివృద్ధికి వారి పనిముట్లను అందించి వారికే తోడ్పడ్డారన్నారు కనుక బీసీలకు పెద్దపీట వేసిన తెలుగుదేశం పార్టీకి బీసీలందరూ ఐక్యంగా కలిసి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఎమ్మెల్యేగా కాకర్ల సురేష్ ని గెలిపించుకోవాలని తెలిపారు శ్రీ కుర్తి రవీంద్రబాబు మాట్లాడుతూ ఐదవ తేదీ నుంచి మొదలు అవుతున్న జయహో బీసీ కార్యక్రమాన్ని అందరం కలిసి జయప్రదం చేయాలి అన్నారు చివరిగా మాజీ జడ్పీ చైర్మన్ చంచల బాబు యాదవ్ మాట్లాడుతూ ఒక్కసారి చూడండి అనే మంత్రంతో అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్సిపి ప్రభుత్వం బీసీలను అలాగే బలహీన వర్గాలను అన్యాయం చేసిందన్నారు బలహీన వర్గాల వారిని అండగా నిలిచి వారి ఎదుగుదలకు తోడ్పడిన తెలుగుదేశం పార్టీ అన్నారు నవరత్నాలని పేరుతో పప్పు వెల్లాలిగా పంచి బీసీలను నిర్వీర్యం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు వైసీపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే సామాజిక న్యాయం ఆర్థిక న్యాయం అన్ని వర్గాల అభివృద్ధికి అవకాశం ఉంటుందన్నారు బీసీలు తెలుగుదేశం కు అండగా నిలవాలని ఆయన సూచించారు ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే బ్రెడ్గా కాకల సురేష్ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండా ఎగురవేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మన్నేటి వెంకటరెడ్డి చింతనబోయిన బయన్న యాదవ్ పాముల సుబ్బరాయుడు ఇతర బీసీ నాయకులు తదితరులు ఉన్నారు

# మండలానికి చేసిన అభివృద్ధి మరో పాతికేళ్లు గడిచినా ఏ నాయకుడు కూడా చేయలేరు..

**పొదలకూరు (సూర్య)మేజర్ న్యూస్..** పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుంటే.. ఏ ఇంటింకి వెళ్లినా ప్రజలు ఆదరిస్తున్న తీరు చూస్తుంటే సొంత ఇంటికి వచ్చినట్లుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాణి పూజిత అన్నారు.మంగళవారం సాయంత్రం ఆమె పొదలకూరు పట్టణంలోని తోగట వీధి, వినాయక మాన్యం, శ్రామిక్ నగర్,పుట్టాయాగుంటలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాన్న కాకాణి గోవర్ధన్ రెడ్డి పొదలకూరు మండలానికి చేసిన అభివృద్ధి మరో పాతికేళ్లు గడిచినా ఏ నాయకుడు కూడా చేయలేని స్థాయిలో చేసి చూపించారన్నారు. అందుకే ధైర్యంగా ప్రజల్లోకి వచ్చి ఓట్లు అడగగలుగుతున్నామన్నారు. పట్టణంలో మట్టి రోడ్డు అనేది లేకుండా చేసి మొత్తం సిమెంట్ రోడ్లు వేయించిన ఘనత నాన్న కాకాణికి దక్కుతుందన్నారు. ప్రతి ఇంటి సొంత బిడ్డగా నాన్నను ఆదరిస్తున్న తీరు సంతోషాన్ని ఇచ్చిందన్నారు. రాబోయే ఎన్నికల్లో సొంత మండల బిడ్డ అయిన కాకాణి గోవర్ధన్ రెడ్డిను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణి చేశారు.ప్రచారానికి వచ్చిన కాకాణి పూజిత కు పీఆర్పీ శివ,సోమా భాస్కర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తెనాలి నిర్మలమ్మ సర్పంచ్ మల్లికా చిట్టెమ్మ, ఉపసర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి,సోమ అరుణ, మండల వైకాపా నాయకులు మొలబంటి శేఖర్ బాబు, జయ మూర్తి రెడ్డి మౌలి సతీష్ కుమార్ రెడ్డి, బొల్లినేని భారతమ్మ, అంజద్, హేమంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## కాకర్ల ,వేమిరెడ్డి, ని కలిసిన పేరం



**వరికుంటపాడు మేజర్ న్యూస్** ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని వరికుంటపాడు మండలం సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పేరం సుధాకర్ రెడ్డి బుధవారం నాడు మర్యాదపురం కలిశారు. ఈ సందర్భంగా పేరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉదయగిరిలో జరిగిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకుల సమావేశంలో పాల్గొనేందుకు సుమారు 500 మంది పైగా తరలివెల్లి కాకర్లకు కలిసామని తెలిపారు. కాకర్ల సురేష్ గెలుపు నియోజవర్గ అభివృద్ధికి మరో మలుపు అని తెలిపారు. వరికుంటకు పాడు మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేస్తున్నారని ,రాను ఎన్నికల్లో వరికుంటపాడు మండలం నుంచి పదివేల మెజార్టీ కాకర్ల సురేష్ కు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి వస్తుందని తెలిపారు.

## మండల టిడిపి కన్వీనర్ఆధ్వర్యంలో ముస్లిం సోదరుల సమావేశం



**మేజర్ న్యూస్ కొండాపురం** మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు మామిళ్ళ పల్లి ఓంకార్ ఆధ్వర్యంలో ముస్లి సోదరులతో సమావేశం. ఇఫ్తార్ విందు కోసం చర్చలు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లిం సోదరుల అభివృద్ధి కోసం కృషి చేశారని తెలిపారు. మసీదుల అభివృద్ధికి నిధులు కేటాయించారని తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించుకు ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, ఎంపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని , ఉదయగిరి లో కాకర్ల సురేష్ ను ఎమ్మెల్యే గా గెలిపించుకోవాలనీ కోరారు. జగన్ మోహన్ రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పాడాలని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జిల్లా అధికార ప్రతినిధి యారవ కృష్ణయ్య, మండల పరిశీలకులు సుబ్బారావు, క్లస్టర్ ఇన్చార్జి వెంకటాద్రి నాయుడు, మైనార్టీ మండల అధ్యక్షులు ఖాసిం, పోలినేని రమేష్ , దామ మహేష్, పొలినేని చంద్రబాబు, రాంమోహన్, అల్లిక మధు, మండలంలోని అన్ని గ్రామాల ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## నేటి నుంచి మండలంలో కాకర్ల ఎన్నికల ప్రచారం

**సీతారామపురం మేజర్ న్యూస్** సీతారాంపురం మండలం లో ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాకర్ల సురేష్ గురువారం ఉదయం 8 గంటల నుంచి సీతారాంపురం మండల పరిధిలోని చిన్ననాగంపల్లి గ్రామం నుంచి ఇంటింటి ప్రచార కార్యక్రమం ప్రారంభమవుతుందని మండల తెలుగుదేశం పార్టీ ఎన్నికల ఇన్చార్జీలు చింతల శీను కప్పా ప్రభాకర్ రావు తెలిపారు. గురువారం నుంచి శనివారం సాయంత్రం నాలుగు గంటల వరకు మండలంలోని 14 పంచాయతీలలోని పల్లె పల్లెకు ఇంటింటికి ప్రచార కార్యక్రమం జరుగుతుందని తెలిపారు., అనంతరం ఉదయగిరి మండలంలో 6వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి ప్రారంభమై తొమ్మిదవ తేదీ నా ఎన్నికల ప్రచారం ముగిస్తుందని, ఎన్నికల ప్రచారానికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొని పల్లె పల్లెకు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

# అభివృద్ధి జరగాలంటే టీడీపీ ను గెలిపించండి



**కలువాయ మేజర్ న్యూస్** అభివృద్ధి జరగాలంటే టీడీపీ ను గెలిపించాలని వెంకటగిరి కూటమి అభ్యర్థి కురుగొండ్ల లక్ష్మి సాయి ప్రియ తెలిపారు.ఆమె మాట్లాడుతూ తాను సేవకురాలిగా వెంకటగిరి అభ్యర్థిగా వచ్చానన్నారు. ఆశీర్వదించాలని కోరారు.కుల్లూరు గ్రామపంచాయతీ లో గ్రామస్తులు గజమాలతో సత్కరించారు.అనంతరం ఇంటి ఇంటికి సూపర్ సిక్స్ పథకాలు ను వివరించారు. ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ చేసే విష ప్రచారం ఎవ్వరు నమ్మవద్దని టీడీపీ ప్రభుత్వం రాగానే ఇంటి వద్దకే పింఛన్ పంపిణీ చేస్తారన్నారు..ఈ రెండు నెలలు సచివాలయంలో పింఛన్ తీసుకోవాలన్నారు..బీసీలకు పెద్దపీట వేసింది తెలుగుదేశంపార్టీ అని తెలిపారు రాష్ట్రంలో బీసీలకు పెద్ద పీట వేసి తగిన ప్రాధాన్యత కల్పించిన పార్టీ తెలుగుదేశం అని కనుక బీసీలు అందరు ఐక్యంగా కృషి చేసి తెలుగుదేశం కు అండగా నిలవాలని తెలిపారు. తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సంయుక్తంగా విడుదల చేసిన బీసీ డిక్లరేషన్ పై కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ పెళ్లి కానుక లక్ష రూపాయలకు పెంపు చంద్రన్న బీమా 10 రూపాయలకే పునరుద్ధరణ చట్టబద్ధంగా కుల గణన విద్యా పథకాలు పునరుద్ధరణ శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు బీసీ భవనాలు కమ్యూనిటీ హాల్ నిర్మాణాలు సంవత్సరంలో పూర్తి చేయడం ఒక లక్ష యాభై వేల కోట్లతో సబ్ ప్లాన్ అమలు 10000 కోట్లతో కార్పొరేషన్ ద్వారా రుణాలు బీసీలకు రక్షణ చట్టం ఏర్పాటు తదితర అంశాలను బీసీల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని డెకరేషన్ ను విడుదల చేశారు అని తెలిపారు కావున బీసీ సోదరులందరూ ఐక్యంగా కలిసి తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలని తెలిపారు వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో బీసీలు అత్యంత దారుణంగా తయారయ్యారన్నారు సమన్యాయం చేశానని ఓట్లు అడగడానికి ఏ ముఖం పెట్టుకుంటారని ఆయన తెలిపారు బీసీలకు ఉన్న రిజర్వేషన్లు తగ్గించి బీసీ పథకాలను కనుమరుగు చేసి మేము సమన్యాయం చేస్తున్నామని తెలుపుకోవడంలో అర్థం లేదన్నారు రాష్ట్రంలో బీసీలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదిగేలా చేసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు చేతివృత్తుల అభివృద్ధికి వారి పనిముట్లను అందించి వారికే తోడ్పడ్డారన్నారు కనుక బీసీలకు పెద్దపీట వేసిన తెలుగుదేశం పార్టీకి బీసీలందరూ ఐక్యంగా కలిసి ఎంపీ గా వెలగపల్లి వరప్రసాద్ రావు ఎమ్మెల్యేగా నన్ను గెలి లపించుకోవాలని తెలిపారు. నవరత్నాల పేరుతో ప్రజలను మోసం చేసారని తెలిపారు.బీసీలను నిర్వీర్యం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు వైసీపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే సామాజిక న్యాయం ఆర్థిక న్యాయం అన్ని వర్గాల అభివృద్ధికి అవకాశం ఉంటుందన్నారు బీసీలు తెలుగుదేశం కు అండగా నిలవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గోనుగుంట వెంకటేశ్వర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జిలు, గడ్డం కిషోర్ రెడ్డి, జగదల్ నాయుడు. యూనిట్ ఇంచార్జ్ చల్లా రాజేష్ రెడ్డి, గ్రామ యూత్ నాయకులు సునీల్ యాదవ్, కాలేశా, సుదర్శన్, మాధవ్, మండల పార్టీ నాయకులు, జనసేన కార్యకర్తలు, యూనిట్ ఇన్చార్జులు, బూతు కన్వీనర్లు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 32 డివిజన్ లో మూకుమ్మడిగా వాలంటీర్లు రాజీనామాలు

**నెల్లూరు (మేజర్ న్యూస్)** తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆయన సొంతం మనుషుల చేత సుప్రీంకోర్టులో ఫిర్యాదు చేయించి వాలంటీర్ల సేవలను నిలిపివేసిన నేపథ్యంలో ఆ విధానాన్ని నిరసిస్తూ మంగళవారం సాయంత్రం నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని 32 వ డివిజన్ చెందిన 43 మంది వాలంటీర్లో మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. వాలంటీర్లు సేవలు నిలిపివేసి నేపథ్యంలో అనేక ప్రజా సేవలు నిలిచిపోయినాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తమకు ఎంతో గౌరవించి వాలంటీరు వ్యవస్థ ద్వారా ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని అందించారని అయితే చంద్రబాబు నాయుడు ఎన్నికల నేపథ్యంలో తన రాజకీయ స్వార్థం కోసం మా సేవలు నిలిపివేసి మమ్మల్ని ఘోరంగా అవమానించిన నేపథ్యంలో తామందరం ఒకేసారిగా రాజీనామాలను చేస్తున్నామని రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకొని తమ



ఉద్యోగాలు మళ్ళీ తీసుకుని ప్రజాసేవ మొదలు పెడతామని వాలంటీర్లు స్పష్టం చేశారు.

# నెల్లూరు బిడ్డను ఆశీర్వదించండి

### సంక్షేమం, అభివృద్ధికి ఓటెయ్యండి

### - సునంద విజయసాయి రెడ్డి

**నెల్లూరు (మేజర్ న్యూస్)**నెల్లూరులో పుట్టి, పెరిగి, ఇక్కడే విద్యాభ్యాసం చేసి, జగనన్న ప్రతినిధిగా నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంచి ఎంపీగా పోటీ చేస్తున్న నెల్లూరు బిడ్డ వి. విజయసాయి రెడ్డిని ఓటుతో ఆశీర్వదించాలని నెల్లూరు వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి వి విజయసాయిరెడ్డి సతీమణి సునంద విజయసాయిరెడ్డి కోరారు. నెల్లూరులో 8 వ వార్డులో బుధవారం సాయంత్రం ఇంటింటకీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో ముందుగా రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలో మహాలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద పూజ చేసి ఎన్నికల ప్రచారం మొదలుపెట్టారు. ప్రచారంలో బాగంగా జగనన్న చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ గడపగడపకూ వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా విజయసాయి రెడ్డి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖలీల్ అహ్మద్ ను గెలిపించాలని కోరారు. నెల్లూరు అభివృద్ధి కోసం ప్రత్యేక మేనిఫెస్టో విడుదల చేశారని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే అభివృద్ధికి ఓటేపినట్లేనని అన్నారు.




నవాపేట కుమ్మరివీదిలో ప్రతి ఇంటినీ పలకరిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓటుతో అశీర్వదించాలని కోరారు. ఇంటింటా ప్రచారంలోహెూ వ వార్డు కార్పొరేటర్ పకౌమాక్షి దేవి, జిల్లా పార్టీ మహిళా అధ్యక్షురాలు మొయిల్ల గౌరి, కార్పొరేటర్లు సాహిత్య, మస్తానమ్మ, వైఎస్సార్సీపీ మహిళా నేతలు మాధవి, హిమబిందు, మహిళలు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో మేకపాటి

**ఉదయగిరి మేజర్ న్యూస్.**రంజాన్ మాస పర్వదినంలో ముస్లిం సోదరులకు ఉదయగిరి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి బుధవారం స్థానిక షాదీ మందిలో ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లింలకు ముందుగా రం



# కోవూరు ప్రజలు మార్పును కోరుకుంటున్నారు

**-వైసీపీ అరాచకాలకు వ్యతిరేకంగా ప్రతిఘటన**

**-టీడీపీ కూటమి విజయం ఖాయం**

**- వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**



**నెల్లూరు (మేజర్ న్యూస్)** వైసీపీ ఆరాచక పాలనకు విసుగెత్తిన కోవూరు ప్రజలు మార్పును కోరుకుంటున్నారని కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని విపిఆర్ నివాసంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గం లో నేడు స్వచ్ఛందంగా పలువురు వచ్చి టిడిపిలో చేరుతున్నారని ఈ పరిణామం ప్రజల్లో వస్తున్న మార్పుకు సంకేతమన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట ప్రయోజనాలే టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రధాన లక్ష్యమన్నారు నిబద్ధతతో సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాదు ఆయా పథకాలు అమలు చేసేందుకు కావాల్సిన సంపద సృష్టించడం కూడా ఎన్డీఏ కూటమి లక్ష్యమన్నారు. రాష్టంలో దళితులపై జరుగుతున్న దాడులపై వేమిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గత అయిదేళ్లలో దళితులపై ఆరు వేల కేసులు పెట్టి వేధించిన పాలక పార్టీకి బుద్ధి చెప్పేందుకు దళితులందరు ఏకం కావాలని పిలుపు నిచ్చారు. మే 13 న జరిగే ఎన్నికలలో టిడిపి కూటమి అభ్యర్థులను గెలిపించి అధికార పార్టీ ఆరాచకాలకు చరమ గీతం పాడాలన్నారు.రానున్నది టిడిపి కూటమి ప్రభుత్వమేనని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ కూటమి 160 సీట్లు గెలవబోతోందన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఉద్యోగులకు నెలజీతాల్లో జరుతున్న జాప్యం ఉండబోదన్నారు. అలాగే రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్లు సకాలంలో చెల్లించే విధంగా రాష్ట ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకుంటోందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్టాన్ని డ్రగ్స్ రహిత రాష్టం గా మారుస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన అయిదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలిచ్చి నిరుద్యోగ రహిత రాష్టంగా మార్చే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటోందని ప్రశాంతి రెడ్డి హామీ యిచ్చారు. అలాగే తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థులకు ఏటా 15,000 చెల్లించే బాధ్యత ప్రభుత్వం తీసుకొంటోందని వెల్లడించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్నదాత పథకం ద్వారా రైతులకు ఏడాదికి 20,000 దీపం పథకం ద్వారా ప్రతి గృహిణికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా అందచేస్తామన్నారు. 18 నుండి 59 సంవత్సరాల వయసున్న మహిళలకు ఆడబిడ్డ నిధి ద్వారా నెలకు 15,000 యిచ్చి ఆదుకుంటామని అలాగే తమ ప్రభుత్వం మహిళలకు ఆర్ టి సి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తోందన్నారు. టిడిపి బిజెపి జనసేన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 50 ఏళ్లు పై బడ్డ బీసీ లకు 4,000 వేల పెన్షన్ యివ్వడమే కాకుండా ప్రస్తుతం 3,000 వేలు యిస్తున్న వృధ్యాప్య పైనషన్ 4,000 వేలకు పెంచుతామన్నారు. ఆంధ్రప్రదేశ్ బంగారు భవిష్యత్తు కోసం జగన్మోహన్ రెడ్డి పై టిడిపి కూటమి చేస్తున్న పోరాటంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పిలుపు నిచ్చారు.

# అభివృద్ధికి ఓటు వేయండి.. రౌడీయిజానికి చోటు ఇవ్వద్దు



**-30వ డివిజన్లో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన ఆదాల**

**- అడుగడుగునా అపూర్వ స్వాగతం**

**నెల్లూరు (మేజర్ న్యూస్)** వచ్చే ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం ప్రజలు అభివృద్ధిని ఆకాంక్షించి ఓటు వేయాలని రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. నెల్లూరు జిల్లా ప్రజలు కాముకులని రౌడీయిజాన్ని సహించరని ఆ విషయాన్ని ఒకసారి ప్రజలందరూ విజ్ఞతతో ఆలోచించి రౌడీయిజానికి ఓటు వేయద్దు అని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని 30వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ చైతన్యపురిలో ఆ డివిజన్ కార్పొరేటర్ కూకాటి ప్రసాద్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. డివిజన్ లోని వైస్సార్సీపీ శ్రేణులు, స్థానిక ప్రజలు, మహిళలు ఆయనకు అపూర్వ ఘన స్వాగతం పలికారు. దారి పొడవునా పూలవర్షంతో ఆయనకు స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వైసిపి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి రెండు చేతులు జోడించి ప్రతి ఒక్కరికి ఆప్యాయంగా అనువాదం చేస్తూ గడపగడప ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన స్థానికని ఉద్దేశించి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో అభివృద్ధిని ఆకాంక్షించే వారికి రౌడీయిజంను ప్రోత్సహించే పెత్తందారులకు మధ్య పోటీ జరుగుతుందని ప్రజలందరూ ఒక్కసారి ఆలోచించి అభివృద్ధికి ఓటు వేయాలని కోరారు. ఇప్పటివరకు తాను ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్న తొమ్మిది నెలల కాలంలో 150 కోట్ల రూపాయలపైబడి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగిందని, ఇంకా చేయాల్సిన అభివృద్ధి చాలా ఉందని, మీ అమూల్యమైన ఓటు ద్వారా నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నంబర్ వన్ అభివృద్ధి చెందిన నియోజకవర్గాలలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంను ప్రథమ స్థానంలో నిలుపుతానని ఈ సందర్భంగా ప్రజలకు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన తనకు ఎంత పెద్ద స్థాయిలో స్వాగతం అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర్ మేయర్ పొట్లురు ప్రవంతిజయవర్ధన్, డీసీసీబీ మాజీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర పార్టీ నాయకులు వై.వి రామిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, పార్టీ నగర అధ్యక్షులు సన్నపరెడ్డి, కార్పొరేటర్ షేక్ సత్తార్, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మలేం సుదీర్ కుమార్ నగర్ రెడ్డి, క్లస్టర్ అధ్యక్షులు టీవీఎస్ కమల్, స్థానిక డివిజన్ నాయకులు తురక సూరిబాబు, ముత్తంగి రామయ్య, నారాయణ రెడ్డి, ప్రార్ధ సారథి, ఏపీస్టేట్ ఎంఎస్ ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, కొండా సాయి రెడ్డి, సిహెచ్ సూరిబాబు, ఆర్ అమర్నాథ్, చెన్నారెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, మల్లు సుధాకర్ రెడ్డి, లంక రామశివారెడ్డి, మాజీ ఏయంసీ చైర్మన్ ఏసునాయుడు, సీనియర్ మైనారిటీ నాయకులు షేక్ ఖాజావలి, ఏ వినోద్ కుమార్ రెడ్డి, అయిరెడ్డి సుబ్బారెడ్డి, బోయిల్ల ఆదిరెడ్డి వై ఎస్ సి పి నాయకులు కార్యకర్తలు, మహిళలు, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సింహపురి సింహంమేరా పాటను ఆవిష్కరించిన విపిఆర్.

**మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలి**



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**తెలుగుదేశం పార్టీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ప్రస్తుత ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రచారాన్ని ఊపు అందుకునేందుకు జబర్దస్త్ ప్రేమ్ కిరాక్ ఆర్ పి పాడిన సింహపురి సింహమేరా వేమిరెడ్డి అనే సాంగ్ ను ప్రజెంట్ చేశారు. నెల్లూరు నగరంలోని స్థానిక మినీ బైపాస్ రోడ్డు, మాగుంట లేఔట్ ప్రాంతంలో ఉన్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నివాసంలో బుధవారం పాట ఆడియో అండ్ వీడియో లాంచింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జబర్దస్త్ ప్రేమ్ కిరాక్ ఆర్ పి మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దానశీలి, దాతృత్వం కలిగిన దాత, సామాజిక సేవా తత్పురుషుడు, సింహపురి ప్రజలకు వెంకటేశ్వర, శివ, సాయి తదితర దేవుళ్లను స్వయంగా చూసినంత సంతోషం కలిగే విధంగా దైవసింతన తో కూడిన భక్తి భావాన్ని ప్రజలకు దంపతులు అందించడం జరిగిందని ఇది ఎంతో శుభ పరిణామం అని అన్నారు. అటువంటి మంచి మనిషి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాజకీయ రంగంలోకి ప్రత్యక్షంగా రావడం సింహపురి ప్రజలు చేసుకున్న పుణ్యం అని అన్నారు. అటువంటి మహానేత పై పాటను రూపొందించడం తన పూర్వజన్మ సుకృతం అని అన్నారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జబర్దస్త్ ప్రేమ కిరాక్ టీం లో ఉన్న అర్జున్ అను రచయిత పాటను రూపొందించగా, ఆర్ పి ఆ పాటకు జీవం పోశాడని ఈ సందర్భంగా తెలియజేశారు. మీడియా, సోషల్ మీడియా ప్రతినిధులు ఈ పాటను అత్యధిక శాతం ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## విజయ్ సాయి రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన ముస్లిం నేతలు



**నెల్లూరు, (మేజర్ న్యూస్)**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే ముస్లింలకు ప్రాధాన్యత లభించిందని ముస్లిం మత పెద్దలు జమైత్ ఏ ఉలమా సాధిక్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మౌలానా సాహెబ్, జియా ఉల్లత్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం నగరంలో రాంమ్మూర్తి నగర్ లోని నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి వి విజయసాయిరెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన వ్యక్తికి అవకాశం కల్పించడం మైనార్టీల పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఉన్న ప్రేమకు అద్దం పడుతోందని అన్నారు. తామంతా ఏకమై వైఎస్సార్సీపీ నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ అహ్మద్ ను గెలిపించుకుంటామని, అలాగే ఎంపీ అభ్యర్థి తో పాటు జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్సీపీ అభ్యర్థుల విజయానికి శక్తి వంచన.లేకుండా కృషి చేస్తామని అన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 2024 ఎన్నికల్లో 7 మంది వైఎస్సార్సీపీ అభ్యర్థులుగా అవకాశం కల్పించారని అన్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించారని అన్నారు. ముస్లిం మత పెద్దలకు ఇల్ల స్థలాలు, ఇతర సమస్యలు పరిష్కరిస్తానని విజయసాయిరెడ్డి ఈ సందర్భంగా హామీ ఇచ్చారని అన్నారు. అంతకు ముందు విజయసాయిరెడ్డి ని కలిసిన మత పెద్దలతో ఆయన మాట్లాడుతూ సిటిజన్ షిప్ అమెండ్మెంట్ బిల్లు పై అన్ని మతాలకు సమానంగా చూడాలని, ఇతర దేశాలలో హింసకు గురవుతున్న మైనార్టీ ముస్లిం లకు సైతం ఇండియా లో పౌరసత్వం కల్పించాలని తమ వాణి వినిపించామని అన్నారు. ముస్లిం లకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చి గౌరవించిన ఘనత జగన్మోహన్ రెడ్డి దేనని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ అహ్మద్, కావలి ఎమ్మెల్యే అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.తదితరులు పాల్గొన్నారు.

## ఇందుకూరుపేట మండలం వైసీపీకి భారీ షాక్

**- వేమిరెడ్డి దంపతుల సమక్షంలో టిడిపికి జై కొట్టిన వైసీపీ సర్పంచ్**

**- దాదాపు వెయ్యి మంది నాయకులు, కార్యకర్తలతో ప్టిడిపి లో చేరిక**



**నెల్లూరు (మేజర్ న్యూస్)**నెల్లూరు పార్లమెంటు ఎన్డీఏ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు అసెంబ్లీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సమక్షంలో ఇందుకూరుపేట మండలం వైసీపీకి చెందిన నిడుముసలి గ్రామ సర్పంచ్ దువ్వూరు మధుసూధన రెడ్డి వైసీపీ వీడి టిడిపిలో చేరారు. నిడుముసలి గ్రామ సర్పంచ్ దువ్వూరు మధుసూధన రెడ్డి వెంట ముదవర్తిపాలెం, కుడితిపాళెం, కాలమూల కంద్రిక గ్రామాలకు చెందిన వైసీపీ గ్రామస్థాయి నాయకులు మరియు వెయ్యి మందికి పైగా వైసీపీ కార్యకర్తలు వేమిరెడ్డి దంపతుల సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా మధుసూధన రెడ్డి మాట్లాడుతూ అవినీతి మయమైన ప్రస్తుత రాజకీయాలలో నిస్వార్ధ సామాజిక సేవలందించే వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు లాంటి వారు చాలా అరుదుగా వుంటారన్నారు. సేవా ధృక్పదంతో ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చిన వేమిరెడ్డి దంపతులకు ప్రజలు అండగా నిలవాలని కోరారు. అవినీతి రహిత అభివృద్ధి జరగాలంటే నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోవూరు శాసనసభ్యురాలిగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై వుందన్నారు.